## నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలి



కోకట్ గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న తాండూరు డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్

యాలాల, మే 18 : రానున్న వర్షాకాలంలో హరితహారంలో భాగంగా నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలని తాండూరు డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని కోకట్, ముద్దాయిపేట గ్రామాల్లోని నర్సరీలతో పాటు కంపోస్టుయార్డు, వైకుంఠధామం, పల్లెప్రకృతి వనాలను పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండవేడి నుంచి మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రికార్డులను పక్కాగా అమలు చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



పర్సాపూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ విజయకుమార్

కొడంగల్, మే 18 : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని తహసీల్దార్ విజయకుమార్ సూచించారు. శనివారం మండల పరిధిలోని పర్సాపూర్, అప్పాయిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం



మార్కెట్‌యార్డులో వర్షపు నీరు నిలిచిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మే 18 : పరిగి వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మార్కెట్‌యార్డును శనివారం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సందర్శించారు. వర్షపు నీరు నిలవడంతో కూరగాయలు విక్రయించే వారు, రైతులు, వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌యార్డు అభివృద్ధికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాల్‌కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

పరిగి, మే 18 : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణంలోని వాసవీమాత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం, లలిత సహస్ర నామం, కుంకుమార్చన, అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు సువర్ణ, ప్రధాన కార్యదర్శి కిరణ్, కోశాధికారి మల్లేశం, ఉపాధ్యక్షుడు వెంకటేశం, వేణు, విజయ్ పాల్గొన్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేనా..?

బోరు బావుల వద్ద నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్తులు

గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో కొత్త బోర్ వేయలేకపోతున్న అధికారులు

ఉన్నతాధికారులు చొరవ చూపాలని ఐనాపూర్ గ్రామస్తుల ఆవేదన

# నిధుల్లేక.. తాగునీటికి కటకట..



నీరు లేక వృథాగా ఉన్న బోరు

వికారాబాద్, మే 18 : వికారాబాద్ జిల్లాలో ఏ గ్రామంలో కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ నీటి సమస్యలు పరిష్కారం కావడంలేదు. వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల అనుబంధ గ్రామం ఐనాపూర్‌లో నీటి సమస్య తలెత్తింది. ఇదివరకు మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటికీ రావడంతో నీటి సమస్య తలెత్తేది కాదు. కానీ నాలుగు, ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో నీటి సమస్య మొదలైంది. మహిళలు నీటి బిందెలతో పొలాల వద్ద వెళ్లి బోరు బావుల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. గ్రామంలో ఒకే ఒక్క బోరు ఉండడంతో అది కూడా ఉండిపోవడంతో గ్రామంలో నీటి కటకట ఏర్పడింది. గ్రామంలో మరో బోరు వేసి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ నుంచి తాత్కాలిక పరిష్కారంగా ట్యాంకర్ ద్వారా శనివారం ఉదయం నీటిని సరఫరా చేశారు. పంచాయతీలో నిధులు లేక పోవడంతో అధికారులు కొత్త బోరు వేయలేక పోతున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు చొరవ చూపి ఐనాపూర్ గ్రామానికి కొత్త బోరు వేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



నీరు లేక నిరుపయోగంగా మారిన నీటి ట్యాంకులు

### గ్రామంలో కొత్త బోరు వేయాలి



గొట్టిముక్కల గ్రామానికి 6 కిలో మీటర్ల దూరంలో ఐనాపూర్ గ్రామం ఉంది. మా గ్రామంలో ఒకే ఒక్క బోరు ఉండటంతో... అందులో కూడా నీరు లేక పోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మిషన్ భగీరథ నీరు రాక మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నీటిని తెచ్చుకోవాలంటే బోరు బావుల వద్దకు వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో మరో బోరు వేయించి నీటి సమస్య పరిష్కరించాలి.

**- నవనీత, ఐనాపూర్**

### నీరు రాక ఇబ్బందులు పడుతున్నాం



ప్రతిరోజూ రావాల్సిన నీరు 4,5 రోజులుగా రాకపోవడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. బోరు బావుల వద్ద నుంచి నీటిని తీసుకొచ్చే పరిస్థితి మళ్లీ వచ్చింది. గతంలో మిషన్ భగీరథ నీరు మంచి సరఫరా అవ్వడంతో నీటి సమస్యలు లేకుండా ఉన్నాం. నీటిని తెచ్చుకునేందుకు పొలాల వద్దకు వెళితే ఉపాధి హామీ పనులకు వెళ్లేందుకు ఆలస్యం అవుతుంది.

**- పద్మమ్మ, ఐనాపూర్**

## ఈ ఏడాది నుంచే ఇంటర్ తరగతులు

బొంరాస్‌పేట, మే 18 : బొంరాస్‌పేట మండలానికి ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంజూరు చేసిందని, ఈ విద్యా సంవత్సరం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభిస్తామని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. పరిగి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించామని తెలిపారు. త్వరలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన మండల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శంకర్ నాయక్ కోరారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బొంరాస్‌పేట, మే 18 : కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది యువకుడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బంద్యప్ప(34) కూలీపని చేసుకుంటూ జీవించేవాడు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలతో మనస్తాపానికి గురైన బంద్యప్ప శనివారం ఉదయం ఇంటి పక్కన ఉన్న గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి అంజిలప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ధారూరులో మోస్తరు వర్షం

ధారూరు, మే 18 : ధారూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. శనివారం ధారూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో చిరుజల్లుల వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



# పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి

### జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

వికారాబాద్, మే 18 : జూన్ 8వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధికసంఖ్యలో కేసులను రాజీ అయ్యేవిధంగా సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ కోర్టు ఆవరణలో పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ పడే విధంగా పోలీసులు చొరవ తీసుకోవాలన్నారు. పిటీ కేసులు, మోటర్ ప్రమాదం కేసులు, ఏండ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్, అదనపు జూనియర్ న్యాయమూర్తి శ్రుతిదూత, పీపీలు అన్వేష్‌సింగ్, సమీనభేగం, జిల్లా పోలీసు అధికారి కోటిరెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పరిగి డీఎస్పీ సాగర్‌రెడ్డి, వికారాబాద్ సీఐ నాగరాజు, జిల్లా పోలీసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి

**పేదలకు ఉచిత న్యాయ సాయం**

పరిగి : ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చని జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగిలోని సబ్‌జైలును జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ముద్దాయిలతో జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పుల వల్ల మీ కుటుంబసభ్యులు క్షోభ పడతారని, తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. జైలు నుంచి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేశ్, జైలు సిబ్బంది విశ్వనాథరావు, పరమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం



మీర్‌పేట పెద్ద చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్త

బడంగ్‌పేట, మే18: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం పడకేసింది. మీర్‌పేట కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడం ఇందుకు కారణమని స్థానికులు అంటున్నారు. కమిషనర్ ఎప్పుడు కార్యాలయంలో ఉండరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిషనర్ కారు మాత్రం కార్యాలయంలో ఉంటుంది. అధికారి ఎక్కడ ఉంటారో తెలియదని వివిధ కాలనీ వాసులు పేర్కొంటున్నారు. రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త గుట్టలుగా పేరుకు పోయింది. దీంతో పందులకు, దోమలకు నిలయాలుగా మారి అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ముందని స్థానికులు వాపోతున్నారు. మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్యం లోపించకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

కందుకూరు, మే 18 : 2024-2025 విద్యా సంవత్సరానికి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, గ్రూపులు, తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో బోధన ఉంటుందని, ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, స్కాలర్ షిప్, బస్సు పాసులు, సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కళాశాల ఫోన్ 93989 665 92, 9542546850లో సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెద్దేముల్, మే 18 : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నేడు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని తాండూరు విద్యుత్ డీఈ భాను ప్రసాద్, ఏడీఈ ఆదినారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల మరమ్మతులు చేపట్టనుండడంతో జనగాం, కందనెల్లి, పెద్దేముల్, కోట్‌పల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం దృష్ట్యా ప్రజలు సహకరించాలని కోరారు.

## ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయాలి


కులకచర్ల, మే 18 : రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. శనివారం కులకచర్ల మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతువారీగా ఓపీఎంఎస్ చేసి వారికి బిల్లులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలులో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఎం శోభ, సిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మురళీధర్

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఏవో

బొంరాస్‌పేట, మే 18 : ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే డీలర్లు రైతులకు విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. శనివారం బొంరాస్‌పేట, తుంకిమెట్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మందులు, ఎరువులు, విత్తనాలు రైతులకు అమ్మిన తరువాత తప్పకుండా రసీదు ఇవ్వాలని సూచించారు.



బొంరాస్‌పేటలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో అనురాధ

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.71 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. **...Disputant**
And
S. Keshavulu Naik and others **...Opponents**
**NOTICE**
To
3) L. Venkatesh S/o L. Thourya, aged 37 years, Occ: Secondary Grade Teacher, O/o Upper Primary School at Gudur (V), Doma (M), Vikarabad (D), R/o H.No. 1-47, Maktha Venkatapoor Post, Chowadapoor (V), Kulakcherla (M), Vikarabad (D) **...Opponents**
Claim for Recovery of Rs. 3,14,868/- (Rupees Three lakhs Fourteen thousand eight hundred Sixty Eight only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Maha bubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.164 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. And **... Disputant**
M/s Siddi Vinayaka Marbles & Granites and others **...Opponents**
**NOTICE**
To
2. G. Balaji S/o G. Bheenya, aged 51 years, Occ: SSE ( Cnw), Mechanical, (Emp. No.24211509650), O/o South Central Railway, at Sanathnagar, Hyderabad, R/o H.No. 4-50/69, Datta Sai Nagar, Keesara (M), Nagaram, Rangareddy (D).
3. G. Rajya S/o G. Thulsya, aged 48 years, Occ: Master Technical Assistant, QC Department (Staff No.00005530), O/o Bharat Dynamics Limited, Hyderabad Dist., R/o Plot No.41, Kushaiguda, Chakripuram, Rangareddy (D).
4. J. Jaggu S/o J. Parsha, aged 51 years, Occ: Fitter (MCM), Mechanical SNF (EMP No.24205524106), O/o South Central Railway, at Sanathnagar, Hyderabad, R/o H.No.4-10/10/1, West Gandhinagar, Shivanandapuri Colony, Nagaram, Medchel, Rangareddy (D).
5. K. Parivardhan Reddy S/o K. Nagi Reddy, aged 49 years, Occ: School Asst., O/o Z.P.H.School, O/o Thondupally (V), Shamshabad (M), Rangareddy (D), R/o H.No.7-25/2, Appireddyapally (V), Gandeed (M), Mahabubnagar (D) **...Opponents**
Claim for Recovery of Rs. 12,90,367/- (Rupees Twelve lakhs Ninety thousand Three hundred Sixty Seven only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LOST OF DOCUMENT**
I, DASHARATH, S/o. GOBRIYA NAYAK R/o. H.No. 1-48, Basheermiya thanda, Yalal Mandal, Vikarabad Dist. I Lost my Original Registered Document bearing no. 739/1996, 5294/2015 while I was going to take a Photo copy / Xerox on 4-5-2024. If Anybody Found Please Contact:
**9848844096**

**WANTED**
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.